# 13. ఓడరేవులు మరియు పట్టణాలు

1. భారతదేశం తీర ప్రాంతంలో **12** ప్రధాన, 139 చిన్న ఓడరేవులు కలవు. తూర్పున 6, పశ్చిమాన 6 కలవు.




2. తూర్పు తీరంలోని ఓడరేవులు **కలకత్తా, హాల్దియా, పారాదీప్, విశాఖ పట్టణం,** చెన్నై, **ట్యుటికోరిన్.**
3. పశ్చిమ తీరంలోని ఓడరేవులు **కొచ్చిన్, మంగుళూర్, మార్మగోవా, ముంబై, నవసేవ, కాండ్లా.**
4. సహజ నౌకాశ్రయాలు **పశ్చిమ** తీరంలో ఎక్కువ.
5. మనదేశంలో పెద్ద ఓడరేవు **ముంబై.**
6. భారత విదేశీ వాణిజ్యంలో నాల్గవ (1/4) వంతు వ్యాపారం నిర్వహించే ఓడరేవు **ముంబై.**







7. కొంకణ తీరంలోని ఓడరేవు **ముంబాయి.**
8. రెండవ పెద్ద ఓడరేవు **చెన్నై.**
9. చెన్నై రేవును నిర్మించిన సంవత్సరం 1859
10. కృత్రిమ ఓడరేవు **చెన్నై.**
11. తూర్పుతీరంలో అతిపెద్ద ఓడరేవు **చెన్నై**
12. కోరమండల్ తీరంలోని ఓడరేవు **విశాఖపట్టణం.**
13. డాల్ఫిన్ నోస్ కొండల వల్ల రక్షణ పొందే ఓడరేవు **విశాఖపట్టణం.**


**కన్వేయర్ బెల్ట్**

14. నదీ ఆధార ఓడరేవు **కలకత్తా.** కలకత్తా ఓడరేవు హుగ్లీ నదిపై కలదు.
15. **గార్డెన్ రీచ్** కలకత్తాలోని నౌకా నిర్మాణ కేంద్రం.




16. ప్రాక్ పశ్చిమ వాణిజ్య రహదారిలో గల ఓడరేవు **కొచ్చిన్.**
17. మలబారు తీరంలోని ప్రధాన ఓడరేవు **కొచ్చిన్.**
18. క్వీన్ ఆఫ్ అరేబియా అని ఏ ఓడరేవును పిలుస్తారు **కొచ్చిన్.**
19. ఒరిస్సా రాష్ట్రంలో **పారాదీప్** ఓడరేవు కలదు.
20. ప్రధాన ఓడరేవులను కేంద్ర ప్రభుత్వం **మేజర్ పోర్ట్ ట్రస్ట్ యాక్ట్** ద్వారా నిర్వహిస్తోంది.

### ప్రశ్నలు – జవాబులు

**1. నౌకాశ్రయానికి, ఓడరేవుకి గల భేదమేమి?**

జ. **నౌకాశ్రయం**




1. నౌకలు ఆగడానికి మాత్రమే వీలు గల దానిని నౌకాశ్రయం అంటారు.
2. ఎగుమతి, దిగుమతి సౌకర్యాలకు ఇచ్చట వీలు ఉండదు.
3. తీర చీలిక, నదీ ముఖ ద్వారం లేదా భూభాగం లోనికి చొచ్చుకొని వచ్చిన సముద్రంలో నౌకాశ్రయం ఏర్పడును.

**ఓడరేవు**




1. భూభాగం నుండి సముద్రాన్ని కలిపే ముఖ ద్వారాన్ని ఓడరేవు అంటారు.
2. దీనిలో ఎగుమతి, దిగుమతులకు వీలు ఉంటుంది.

**2. కలకత్తా ఓడరేవు ఎదుర్కొంటున్న సమస్యలేవి?**




జ. **కలకత్తా ఓడరేవు ఎదుర్కొంటున్న సమస్యలు**

1. కలకత్తా ఓడరేవు నదీ ఆధార ఓడరేవు.
2. పూడిక సమస్య ఎక్కువ.
3. వేసవిలో లోతు తక్కువగా ఉంటుంది.
4. నౌకలు స్వేచ్ఛగా తిరిగే వీలుండదు.




**3. ముంబాయి ఓడరేవు దేశంలో అతి పెద్ద ఓడరేవు కావడానికి ఏ ఏ అంశాలు తోడ్పడుతునాయి?**

**ముంబాయి అతి పెద్ద ఓడరేవు కావడానికి తోడ్పడిన అంశాలు**

1. ముంబాయి ఓడరేవు పడమటి తీరంలో మధ్యలో కలదు .
2. ముంబాయి ఓడరేవు లోతైనది.







3. ఇది సహజ ఓడరేవు .
4. ఇచ్చట రవాణా వ్యవస్థ అభివృద్ధి చెంది ఉంది.
5. పరిశ్రమలు కూడా కలవు.
6. ఎగుమతులు, దిగుమతులకు అనుకూలమైనది.
7. దేశంలోని అన్ని ప్రాంతాలతో రవాణా సౌకర్యాలున్నాయి.
8. సారవంతమైన నేలలు వల్ల పంటలు బాగా పండుతాయి.
9. ఐరోపా, ఉత్తర అమెరికాలకు దగ్గరగా కలదు.
10. అందువల్ల ముంబాయి ఓడరేవు దేశంలో అతి పెద్ద ఓడరేవు అయినది.

K. S. BOOKS BY K. SURESH - 9441775926